# యాంటీక్లైమాక్స్

ఎల్. ఆర్. స్వామి

కారు వేగం అందుకోవటంతో చల్లని గాలి మొహానికి తగిలింది-డిసెంబరు నెలలోని చల్లని గాలి-'విండ్ స్క్రీన్' దించేసి వెనుక సీటులో కాళ్ళు జాపుకుని కూర్చున్నాడు మురారి.

రోడ్డు నిర్మానుష్యంగా వుంది. ముక్కలు విరిసిన నీలాకాశం అనే దోమ తెర క్రింద, ప్రపంచం వెన్నెల ఒడిలో ఒదిగి పోయింది.

పార్టీలో తాగిన విస్కీ పొట్టనిండా వున్నా చలి అనిపించింది మురారికి. 'విండ్ స్క్రీన్' వేసినా, స్వెట్టర్లు తొడుక్కున్నా, ఆగేది కాదా చలని అతనికి తెలుసు. తన భార్య దగ్గరుంటే బాగుండేది అనుకున్నాడు. ఎకౌంట్స్ మేనేజర్ ఈ రాత్రికి ఏం ఏరేంజ్‌మెంట్లు చేసాడో! సాధారణంగా అన్ని ఏర్పాట్లూ గెస్ట్ హౌస్‌లో చేసే వుంటాడు.

మురారికి ఏభై ఏళ్ళు దాటాయి గానీ, చాలా ఆరోగ్యంగా వుంటాడు. ఉక్కులాంటి అతని శరీరం, తెల్లగా నిగనిగ లాడే మొహమూ అతని ఆరోగ్యానికి ప్రతి బింబాలు. వీడని మందహాస రీతిలో ఎప్పుడూ హుషారుగా కనిపించే మురారికి ముప్ఫయి ఐదేళ్ళ కన్నా ఎవరూ అంచనా వేయరు. శారీరకంగానే కాక మానసికంగా కూడా ముసలితనం అంటని మురారి మంచి రసికుడు. వృత్తిరీత్యా ఊళ్ళు తిరగటం అలవాటయిన మురారికి, విందులన్నా, వినోదాలన్నా చాలా ఇష్టం.

కంపెనీ లాభ నష్టాల లెక్కలు చూచి "బేలెన్స్ షీటు" సంతకం చేయటానికి ఆ వూరు వచ్చేడు 'చీఫ్ ఆడిటర్' మురారి. 'బేలెన్స్ షీట్' సంతకాలయిన తరువాత జనరల్ మేనేజర్ ఒకసారి పార్టీ ఏర్పాటు చెయ్యటం ఆనవాయితీ. ఆ రోజు మంచి డిన్నర్ ఏర్పాటు చేశాడు. చల్లని వాతావరణం, కావాల్సినంత విస్కీ, మంచి భోజనం-బాగా ఎంజాయ్ చేసారు అందరూ. జనరల్ మేనేజర్, అతని భార్య కాక, ఎకౌంట్స్ సెక్షన్‌లో ఓ పది మంది ఆఫీసర్లు, వారి సతీమణులు వచ్చారు పార్టీకి. పది రోజులుగా లెక్కలు చూసి చూసి బుర్ర వాచిపోయిన మురారి హాయిగా తాగాడు. బుర్రలోని బరువు దిగిపోయి చాలా తేలికనిపించిందతనికి. ఎకౌంట్స్ మేనేజర్, అతని భార్య మురారిని విడిచిపెట్టకుండా కంపెనీ ఇచ్చేరు. అందంగా, తీర్చి దిద్దిన బొమ్మలా కనిపించే ఎకౌంట్స్ ఆఫీసర్ భార్య మురారిని ఎంతో ఆకట్టుకుంది.

ఆవిడ విలిపి మాటలు, చేష్టలు, నిదురించిన కోరికలని లేపుతున్నట్లు అనిపించింది మురారికి. ఎంత అందంగా వుందీ ఆమె...

కారుకి సడెన్ బ్రేక్ వేసాడు డ్రైవర్. స్కూటర్ మీద కారుకి అడ్డంగా వచ్చిన ఓ యువ జంటని తప్పించి మళ్ళా కారు స్టార్ట్ చేసాడు డ్రైవర్. స్కూటర్ నడుపుతున్న భర్త నడుము చుట్టూ చేతులు చుట్టేసి హాయిగా నవ్వుతోంది ఆ అమ్మాయి.


దూరంగా విద్యుద్దీపాలతో వెలుగుతున్న నగరం, ఓ వేశ్యలా కనిపించింది. దూరం నించి చూస్తే ఎంతో అందం. దగ్గర కెళ్ళే కొద్దీ కనిపిస్తాయి కుళ్ళు కాలువలు, నగరానికి నరాలైన వికృతమైన రోడ్లు.

మురారికి ఏదో బాధ, అస్వస్థత అనిపించింది. ఏదో కోరిక.

గెస్ట్ హౌస్ చేరుకుంది కారు. నిద్ర కళ్ళతో లేచి వచ్చి కారు డోర్ తెరిచాడు ఎటెండర్.

"అమ్మాయి చాలా సేపటి నుంచి వెయిటింగ్‌లో వుంది సార్" రూమ్ వైపు వెళుతున్న మురారితో చెప్పాడు ఎటెండర్.

అయితే అన్ని ఎరేంజ్‌మెంట్స్ చేసాడన్న



మాట అని అనుకున్నాడు మురారి. లెక్కల్లో తప్పులు చేసినా ఇలాంటి వాటిలో తప్పు చేయని ఎకౌంట్స్ మేనేజర్ని మనసారా అభినందించేడు. వృత్తిలో ప్రావీణ్యం కన్నా, ఇలాంటివే ఉద్యోగాన్ని నిలబెట్టేవని, మనిషిని పైకి తెచ్చేవని ఎకౌంట్స్ మేనేజరుకి తెలుసు కాబోలు!

దగ్గరకు వేసివున్న రూమ్ తలుపులు మెల్లగా తెరచాడు మురారి. రూంలో ఓ మూలగా నేలమీద పడుకుని వుంది ఓ ఆకారం.

నైట్ బల్బ్ వెలుగులో ఏదో ఆకారం కనిపించింది గానీ, మనిషిని పోల్చుకోలేక పోయాడు.

రూంలోకి వెళ్ళి లైటు వేసాడు. సడేన్‌గా వెలుగు రావటం వల్ల కంగారుపడి లేచి కూర్చుంది ఆ అమ్మాయి.

చాలా అందమైన అమ్మాయి. తీర్చి దిద్దిన కళ్ళు, మొహం. రంగు కొంచెం తక్కువైనా ఆకర్షణీయమైన శరీరం-అప్పుడే వికసిస్తున్న లేత సన్నజాజి పువ్వులా అందంగా కనిపించింది ఆమె.

"కూర్చో" కంగారుగా వెనక్కు వెనక్కు వెళుతున్న ఆమెతో అన్నాడు మురారి.

"నీ పేరేవిటీ?"

"సుశీల" భయంగా మెల్లగా అంది ఆమె.

తనలో తను నవ్వుకున్నాడు మురారి. సీతలు, సావిత్రులు, అరుంధతులు అయాక ఇప్పుడు సుశీల తన చేతికి అందుతోందన్న మాట!

టాయ్‌లెట్ కెళ్ళి బట్టలు మార్చుకున్నాడు. పౌడరు రాసుకుని, సెంటు స్ప్రే చేసుకున్నాడు. బట్ట బుర్రలోని అక్కడక్కడ వున్న వెంట్రుకలని ఒకసారి దువ్వుకొని మంచం మీద కూర్చున్నాడు.

నేల మీద వాలిపోయి నిద్ర పోతోంది సుశీల. పాపం-పదిహేనేళ్ళ చిన్నది. లోకంలో వుండే కుళ్ళు కల్మషం తెలియని చిన్నది!

ఎటెండర్ వచ్చి రెండు సీసాలు, గ్లాసులు బల్ల మీద పెట్టాడు. మురారికి ఎప్పుడు ఏం కావాలో ఎటెండర్‌కు బాగా తెలుసు.


గ్లాసులో విస్కీ పోసుకుని రెండు గుక్కలు తాగేడు. ఒంట్లో చలి తగ్గిపోయింది.

సుశీలని లేపాడు.

"నువ్వెక్కడుంటున్నావ్?"

"బాబుగారింట్లో వుంటున్నానండీ. పిల్లల్ని ఆడిస్తాను."

అంటే ఈ అమ్మాయి ఎకౌంట్ మేనేజర్






## 'అట్లే' అనలేకపోయిన అట్లీ

రెండవ ప్రపంచ యుద్ధానంతరం, బ్రిటిష్ ప్రధాని పదవిని విన్‌స్టన్ చర్చిల్ నుంచి తీసుకుని, మన దేశాన్ని బ్రిటిష్ ఆధిపత్యం నుంచి తప్పించి, మనకి స్వరాజ్యం రావడానికి సహాయపడిన లేబర్ పార్టీ నాయకుడు అట్లీ- 1947 నాటికి ఆయనే బ్రిటిష్ ప్రధాని.

1945కి పూర్వం, అంటే చర్చిల్ మిశ్రమ ప్రభుత్వం స్థాపించే నాటికే లేబర్ పార్టీకి ఆయన నాయకుడు. ఆయన సిగ్గరి, టెలివిజన్‌లో కనిపించడానికి అంతగా ఇష్టపడే వాడు కాదు. అందువలన ఆయన ముఖం అంతగా పరిచయం లేదు చాలా మందికి.

ఓ రోజున ఆయన హారవ్ హౌస్‌కి ఓ కార్యకర్త వచ్చి లేబర్ పార్టీ ఎంతగొప్పదో చెప్పి, మీరేమైనా సరే లేబర్ పార్టీలో చేరాలని ఆయన్ని వత్తిడి చేయసాగాడు. ఏం సమాధానం చెప్పాలో ఆయనకి మొదట అర్థం కాలేదు. అట్లే అనడమా-కాదనడమా? కాస్సేపు ఇబ్బంది పడి ఆ తర్వాత నెమ్మదిగా అన్నాడు "బాబూ నేను ఇప్పటికే లేబర్ పార్టీలో మెంబర్ని - పార్లమెంట్‌లో ఆ పార్టీ నాయకుణ్ణి కూడా. నా పేరు అట్లీ" అన్నాడు.

—పోలాప్రగడ

ఇంట్లో పనిపిల్ల అన్నమాట.

ఇంకో రెండు 'సిప్'లు తాగేసరికి ఒంట్లో హుషారు ఎక్కువైంది. మెల్లగా లేచి తలుపు వేశాడు. తల దించుకుని నేల మీద కూర్చున్న సుశీల తల ఎత్తి చూడనే లేదు.

దగ్గరకెళ్ళి సుశీల మొహం ఎత్తేడు. చప్పున లేచి నుంచుంది సుశీల.

కౌమార్యం పూర్తిగా వీడ్కోలు చెప్పనటువంటి ఆమె పాల బుగ్గలు చూసి చాలా సరదా కలిగిందతనికి. విరిసీ విరియని యౌవనాన్ని ఆమె ధరించిన బట్టలు దాచలేక పోతున్నాయి. ఆమెలోని కంగారు, ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేసింది. రెండు చేతులతోనూ సుశీలను అందుకోబోయాడు.

కిరాతకుని బాణానికి భయపడి పారిపోయే లేడి పిల్లలా తలుపు దగ్గరకు పరుగు పెట్టింది సుశీల.

"ఇదేంటండీ బాబుగారు! ఇదేంటి?"

అనుభవం లేని ఆ అమ్మాయి కంగారు పడుతున్నదని తెలుసుకున్నాడు మురారి. ఓ సిగరెట్టు వెలిగించి అన్నాడు "రా. భయపడకు. వచ్చి ఈ మంచం మీద కూర్చో."

"ఒద్దండీ బాబుగారు. ఒద్దండీ. నేను వెళ్ళిపోతాను. గడియ తీసేయండి."

అమ్మదొంగా. వెళ్ళిపోతుందట! ఇదేదో కొత్తదిలా వుంది.

"తెల్లారాక నేనే నిన్ను కార్లో తీసికెళ్ళి బాబుగారింట్లో దిగబెడతాలే! ఇప్పుడు నువ్వెళితే బాబుగారికి కోపం వస్తుంది."

గోడ మీది గడియారం టింగ్ టింగ్ మని నడుస్తోంది. బెదిరిపోయి పారిపోతున్న ఆడపిల్లలా పరిగెత్తే కోణార్క ఎక్స్‌ప్రెస్ కూత దూరం నుంచి వినబడింది.

సుశీల అక్కడే నించుంది.

"నిన్ను బాబుగారు ఇక్కడికి ఎందుకు పంపించినట్టు" చేతికందిన సువర్ణావకాశాన్ని విడచి పెట్టడం ఇష్టంలేని మురారి విసుగ్గా అడిగేడు.

"ఏమోనండీ బాబుగారు. నాకేం తెలుసు?" బాగుంది నాటకం!

"తెలియకపోతే ఇక్కడి కెందుకు తగలడ్డావ్?"

"బాబుగారు రమ్మన్నారు కనుక వచ్చానండి. ఇవ్వాళ బాబుగారింట్లో చుట్టాలొస్తారని, నన్నిక్కడ పడుకోమన్నారండీ. బాబుగారే ఈ గదిలో దిగబెట్టారండీ!"

"ఉద్ధరించాడులే" మురారి కోపం ఆపుకోలేక పోయాడు.

"కోపగించుకోకండి బాబుగారు, నేను ఎల్లిపోతాను. మీరు పండు కోండురుగాని."

"అప్పటికీ అన్నానండీ బాబు. ఈ గదిలో ఎవరైనా పండుకొంటారేమోనని...ఎవరూ రారు. నువ్వు పడుకో అన్నారండీ."

"అలాగా? అయితే నన్ను వెళ్ళిపొమ్మంటావా?"

"మీరెందుకండీ బాబు వెళ్ళిపోవటం. మీ ఇల్లు ఇక్కడ కాదు కదా?"

"నీకెలా తెలుసు?" మాటలు పొడిగించాలని అన్నాడు మురారి.

"ఇక్కడోళ్ళెవరూ పండుకోటానికి ఇట్ట రారులెండి. అయినా బాబుగారు, మీ వూరిలో మీకు ఇల్లు వుందండీ?"

"ఎందుకు లేదు? ఇల్లూ వుంది, పిల్లలూ వున్నారు."

"ఆడ పిల్లలా అండీ, పెళ్ళిళ్ళు చేసేసినారాండీ?"

"అప్పుడే పెళ్ళా" ఓ నిముషం ఆగాడు మురారి. తన ఇల్లు, కూతురూ గుర్తుకొచ్చారు.

తాగు తున్న సిగరెట్టులోని నుసి దులిపి మళ్ళీ పీల్చాడు. ఇంచుమించు సుశీలంతే వుంటుంది మురారి కూతురు. ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం చదువు తోంది. అది ఇప్పుడు నిద్రపోయి వుంటుంది. ఇంటి కెళ్ళేటప్పుడు దానికి మంచి వాచీ కొని కెళ్ళాలి.

సిగరెట్టు పీక పారేసాడు మురారి. లేచి సుశీల వైపు నడిచాడు. అడుగు ముందుకు పడ లేదు. దీప శిఖను చూసిన మత్తేభంలా వెనక్కు నడిచాడు. మంచం మీద కూలబడ్డాడు. తల ఎత్తి సుశీల వైపు చూసాడు మరోసారి. అతనికి సుశీల కనిపించలేదు. తన కూతురే నిలబడినట్లు తోచింది.

బెల్లు నొక్కి ఎటెండర్‌ని పిలిచాడు. కారు సిద్ధం చెయ్యమన్నాడు.

ఎటెండర్‌తో సుశీలని పంపించటానికి మనస్సు ఒప్పలేదు మురారికి. అసలే తాగేసి వున్నాడు వాడు. అర్ధరాత్రి పూట అమ్మాయి భారం వాడి మీద ఒదిలేస్తే ఎలాగ?

సుశీలని ఎకౌంట్స్ మేనేజర్ ఇంట్లో అప్ప చెబుదామని బయలుదేరాడు అతను.

మానవ సహజమైన బలహీనతపై దెబ్బ కొట్టి మానం కాపాడుకున్న సుశీల కార్లో కూర్చుని తనలో తను నవ్వుకుంది. ●

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్